ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
7
మంగళవారం 9 ఏప్రిల్ 2024



నేడే ఉగాది పర్వదినం.. క్రోధి నామ సంవత్సరం పేరిట నూతన ఏడాదిలోకి అడుగు.. ప్రతి ఏడాది ఈ పండుగ పేరిట పంచాంగం శ్రవణం నిర్వహించడం రివాజు కాకపోతే ఇది ఎన్నికల ఏడాది కావడంతో ఈ పంచాంగ పఠనంపై ఎనలేని ఆసక్తి.. అటు ప్రజలకు ఇటు నేతలకు అందరికీ క్రోధి నామ సంవత్సరం ఎన్నికల ఫలితాలపై ఏం చెబుతుందో అనే ఉత్కంఠ.. ఎప్పుడూ లేని విధంగా గడిచిన ఉగాదుల్లో చెప్పిన పంచాంగాల్లో ఎన్ని నిజమయ్యాయో అంటూ లెక్కలు తీస్తూ విపరీతమైన టెన్షన్‌లో అభ్యర్థులు ఉన్నారు.

తప్పదు.. తాగించేయ్!



- మద్యం దుకాణ ఉద్యోగులపై అధికారుల ప్రతాపం
- రెండున్నరేళ్లుగా షాపుల్లో మగ్గిపోయిన నాసిరకం మద్యం
- ఎన్నికల ప్రచారాల్లో తోసేయాలని విశ్వ ప్రయత్నం
- ప్రభుత్వం మారితే తిప్పలు తప్పవన్న ఆందోళనలో అధికారులు
- ఒక్కో షాపులో నేడు 600 నుంచి 1200 కేసులు
- వాటిని అమ్మకుంటే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని బెదిరింపులు

నిల్వ మద్యం.. అమ్మాల్సిందే!

ఎక్సైజ్ పోలీస్: పాత స్టాకు ఎప్పటికి అప్పుడు అమ్మమని చెబుతున్నాం. ఎందుకు అమ్మట్లేదు.
షాపు ఉద్యోగి: మేం అన్ని బ్రాండ్లు సేల్‌కు పెడుతున్నాం సార్. కానీ ఎవరూ తీసుకోవడం లేదు సార్.
పోలీస్: ఇదే మాట రేపు అధికారులకు కూడా చెప్పు. వాళ్లే చూసుకుంటారు.
షాపు ఉద్యోగి: కాదు సార్! నేను వాళ్లతో చెప్పలేను కదా సర్!
పోలీస్: అయితే మేం ఇబ్బంది పడాలా? ఇందాక ఒక షాపు అతడు అలాగే చెబితే చేతైతే చెయ్.. లేకపోతే వెళ్లిపో అన్నారు సార్! నీ ఇష్టం..
- ఇదీ జిల్లాలో మద్యం షాపు ఉద్యోగులను నాసిరకం నిల్వ మద్యం అమ్మాలని ఎక్సైజ్ పోలీసులు బెదిరిస్తున్న తీరు. దీంతో ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారు.

- ఏమ్మా పాత స్టాకు సేల్‌కి ఎందుకు పెట్టడం లేదు? పాత బ్రాండ్లు కూడా సేల్‌కు పెట్టండి. ముందు ఇవి అమ్మండి. అప్పటి వరకూ మిగతా బ్రాండ్లు ఏవీ పెట్టవద్దు. మిగతా బ్రాండ్లు ఒక్క బాటిల్ పోయినా ఒప్పుకోను. సాయంత్రం మీరు వేసే షీటు చూస్తాను. తేడా వస్తే ఒప్పుకోను-
- ఇది రెండురోజుల క్రితం ఎక్సైజ్ ఈఎస్ ఒక షాపు సూపర్‌వైజర్‌కు చేసిన హెచ్చరిక!

గుంటూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నాసిరకం మద్యం అమ్మాల్సిందేనంటూ మద్యం షాపుల ఉద్యోగులపై గత కొంతకాలంగా చేస్తున్న ఒత్తిడి తారాస్థాయికి చేరింది. నేరుగా జిల్లాస్థాయి అధికారులే ఈ బెదిరింపులకు దిగుతున్నారు. నిల్వ బ్రాండ్లు అమ్మాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. మరో వైపు నిల్వ మద్యం అమ్మకానికి పెడితే ఆ బ్రాండ్లను మందుబాబులు ముట్టుకోనైనా ముట్టుకోవడం లేదు. దీంతో ఉద్యోగుల పరిస్థితి కరవమంటే కప్పకు కోపం.. విడవ మంటే పాముకు కోపం అన్న చందంగా పరిస్థితి తయారయింది. అధికారుల మందలింపులు, బెదిరింపులు వారికి నిత్యకృత్యంగా మారిపోయి, ఏం చేయాలో తెలియని స్థితిలో సతమతమవుతున్నారు.

భారీగా పేరుకు పోయిన నాసిరకం మద్యం నిల్వలు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ పేరుతో రిటైల్ షాపులన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చింది. అప్పటివరకూ ఉన్న బ్రాండ్లను తీసేసి ఊరు, పేరు లేని కొత్త బ్రాండ్లను పరిచయం చేసింది. అందుకోసం వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. దాన్ని అవకాశంగా తీసుకున్న ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు మరికొన్ని నాసిరకం బ్రాండ్లను ప్రోత్సహించారని తెలుస్తోంది. కమీషన్లకు కక్కుర్తి పడి ఆ బ్రాండ్లను ఇష్టారాజ్యంగా షాపులకు తరలించారు. దీంతో ఒక్కో షాపులో పరిమితికి మించి నాలుగైదు రెట్లు మద్యం కేసులు నిల్వలు పడి వున్నాయి.



లిక్కర్ షాపులో మద్యం కేసుల బారులు

ఒక్కో షాపులో వేల కేసులు...

ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ఒక్కో రిటైల్ షాపు నిల్వ పరిమితి 280 నుంచి 350 మద్యం కేసులు మాత్రమే. ఒక షాపులో గరిష్టంగా 350 కేసులకు మించి మద్యం నిల్వ వుండకూడదు. కానీ ప్రస్తుతం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఏ షాపులో చూసినా 40 లక్షల నుంచి కోటి రూపాయల విలువ చేసే 600 నుంచి 1200 మద్యం కేసులు, బీరు 25 నుంచి 60 కేసులు, నిల్వ వున్నట్లు తెలుస్తోంది. రాయల్ రైట్, ఓషన్ బ్లూ, అంబర్ హార్స్, 9 సీ హార్సెస్, ఒరిజినల్ ఛాయ్స్, సథరన్ బ్లూ, గోల్డెన్ స్ట్రైప్స్ విస్కీ, బ్రాందీ వంటి బ్రాండ్లు వందల కేసుల్లో నిల్వలు పడి వున్నాయి. ఇప్పుడు ఆ నిల్వలను అమ్మాలని అధికారులు ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారు.

ఇండెంటుతో సంబంధం లేకుండా సరఫరా..

సాధారణంగా ఒక షాపులో ఏ బ్రాండు ఎక్కువగా నడుస్తోంది. ఏ బ్రాండు ఎక్కువగా నడవడం లేదు అనేదాన్ని బట్టి షాపు సూపర్‌వైజర్ లిక్కర్ డిపోలకు ఇండెంట్ ఇస్తారు. కానీ దాంతో సంబంధం లేకుండా అధికారులు నాసిరకం మద్యాన్ని సరఫరా చేశారు. అవి నడవడం లేదని షాపు సిబ్బంది చెప్పినా పట్టించుకోకుండా వాటిని సరఫరా చేశారు. ఆ బ్రాండ్లు ప్రాణాంతకంగా మారడంతో మందుబాబులు వాటివైపు తిరిగి కూడా చూడలేదు. చేసేదేమీ లేక షాపు ఉద్యోగులు వాటిని పక్కనపెట్టి ఊరుకున్నారు. ఇలా రెండు ఏళ్లకు పైగా నిల్వలు మద్యం కేసులు పేరుకుపోయాయి. వాటిలో చాలా వరకూ ఇప్పుడు రంగు మారిపోయాయని సిబ్బంది చెబుతున్నారు. వాటిని అమ్మాలంటే వణికిపోతున్నారు. అధికారులు మాత్రం అమ్మి తీరాల్సిందేనంటూ పీక మీద కత్తి పెట్టి బెదిరిస్తున్నారు. అసలే నాసిరకం మద్యం. అందులోనూ ఏళ్ల తరబడి నిల్వ వున్న మద్యం కావడంతో దాన్ని విక్రయించేందుకు ఉద్యోగులు జంకుతున్నారు. ప్రాణాంతకంగా మారిన ఆ మద్యం తాగి మందుబాబులకు ఏమైనా జరిగితే ఆ నేరం తమ మీదకే వస్తుందని వారు భయపడుతున్నారు. ఇదిలా వుండగా అధికారులు ఒత్తిడి అంతకంతకూ పెంచుతూ వున్నారు. ఉద్యోగాలు పోతాయని బెదిరిస్తున్నారు. అయినా సరే ఈ మద్యం అమ్మడం తమ వల్ల కాదని, ఉద్యోగాలు మానుకోవడమే శ్రేయస్కరమని మెజారిటీ ఉద్యోగులు భావిస్తున్నారు.

ఎన్నికల హడావుడిలో సొమ్ము చేసుకునే యత్నం

మే 13న రాష్ట్రంలో సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దాన్ని అనువుగా చేసుకుని నిల్వ మద్యాన్ని సొమ్ము చేసుకోవాలని ప్రభుత్వం, అధికారులు భావిస్తున్నట్లుగా తెలియ వస్తోంది. ఎన్నికల ప్రచారాల సమయంలో పెరిగే మద్యం డిమాండును ఆసరా చేసుకుని నిల్వ మద్యాన్ని అమ్మేయాలని అధికారులు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు ప్రభుత్వం మారితే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందన్న భయం, ఒప్పందం చేసుకున్న డిస్టిలరీల నుంచి వచ్చే ఒత్తిడి తదితర అంశాల దృష్ట్యా నిల్వ మద్యాన్ని మందుబాబుల గొంతులో ఎలాగోలా పోసేయాలి. వాటిని కాసులుగా మార్చుకోవాలని అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఇది తమ ప్రాణాల మీదకు వస్తుందేమోనని ఉద్యోగులు భయపడిపోతున్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(మంగళవారం)
సహారీ (ఉదయం) 4.40 (బుధవారం)

ఉగాది వేళ... ఎన్నికలలో!



- క్రోధి నామ సంవత్సరంలోకి నేడే ప్రవేశం
- పొలిటికల్ పంచాంగంపై సర్వత్రా ఆసక్తి
- కిందటి పంచాంగం శ్రవణాలను తిరగేస్తున్న నేతలు
- జోస్యాలు ఎన్ని నిజమయ్యాయో అంటూ లెక్కలు
- కొత్త ఆశలకు ఈ ఉగాది పునాది కావాలంటున్న టీడీపీ

బాపట్ల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ ఇప్పటికే నేతలు ప్రచారం జోరు పెంచి కోపతాపాలకు లోనవుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ హీట్ మరింత పెరిగి విమర్శల ధాటి పెరగనుంది. క్రోధం అంటే కోపం.. సరిగా ఎన్నికల మూడ్‌కు సరిపోయే విధంగా యాదృచ్ఛికంగా ఈ ఏడాదిని క్రోధి నామ సంవత్సరంగా పేర్కొనడం గమనార్హం. శోభకృత్ నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి క్రోధి నామ సంవత్సరంలోకి మంగళవారం తెలుగు ప్రజలు అడుగుపెట్టనున్నారు.

అన్ని రుచులను స్వీకరిస్తారా లేక...

ఎన్నికల ఏడాది కావడంతో నేతలకు ఏరుచి మిగులుతుందో అనే లెక్కలు ఇప్పటికే వేస్తున్నారు. ఎవరికి వారు క్రోధినామ సంవత్సరం తమకు గెలుపును అందించి తమకు తీపిని మిగిలిస్తుందనే భావిస్తున్నారు. ఓటర్లు మాత్రం ఇప్పటికే ఓ నిర్ణయానికి రాగా ఉగాది పర్వదినం రోజు దానిని మరింత దృఢ పరుచుకుని ఎవరికి చేదు గుళిక ఇవ్వాలో తేల్చేసుకుని దానిని మనసులో పదిలంగా భద్ర పరచుకుని పోలింగ్‌రోజు అందించనున్నారు. ఇప్పటికే పాలకపార్టీ ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అన్నీ రుచులను సమపాళ్లలో రంగరించ లేకపోయామనే అంచనాకు వచ్చింది. దీంతో అయిష్టంగానే ఉగాది షడ్రుచుల పచ్చడిని తీసుకోవడానికి సిద్ధమైనట్లు కనిపిస్తోంది.

ఉగాదిని ప్రచారంలోకి జొప్పిస్తూ...

జిల్లాలో అధికార వైసీపీ క్రోధినామ సంవత్సరం మిగల్చబోయే చేదును తలచుకుని డీలా పడుతుంటే మరోవైపు టీడీపీ మాత్రం ఈ ఏడాది ఉగాదిని ప్రజల భవిష్యత్తుతో ముడిపెడుతూ వారిని ఆలోచింప చేసేవిధంగా నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ ఉగాది ఆంధ్రుల ఆశలకు పునాది వంటిదని, ఓటర్లు ఆలోచించి కూటమికి ఓట్లు వేయాలని తద్వారా రోజూ ఉగాదే వస్తుందని లేకపోతే రాష్ట్రానికి గోదారి ఖాయమనే ఎన్నికల ప్రచారాన్ని ఓటర్ల ముందుకు తీసుకెళుతున్నారు.

పార్టీ కార్యాలయాల్లో జోరుగా పొలిటికల్ పంచాంగం..

గతేడాదితో పోలిస్తే దాదాపు ప్రతి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం జరపడానికి పార్టీ నేతలు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎవరికివారు పొలిటికల్ పంచాగం తమకే అను కూలమని చెప్పించుకోవడానికి తహతహలాడుతున్నారు. అతి కొద్ది మంది నేతలు మాత్రం పంచాంగ శ్రవణంలో తమ జోక్యం లేకుండా ఉన్నది ఉన్నట్లు వివరించాలని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు గత ఉగాదుల్లో చెప్పిన పంచాంగ శ్రవణాల్లో ఎన్ని నిజమయ్యాయనే లెక్కలు కొంతమంది తీస్తున్నారు.

ఈ ఏడాది తమదే...

క్రోధి నామ సంవత్సర ఉగాది కచ్చితంగా తమదేననే ధీమాను టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది ఉగాదితో పోలిస్తే ఈ ఉగాది తమకు ఎంతో ప్రత్యేకమని టీడీపీ అంటోంది. వైసీపీ పాలనపై ఉన్న మబ్బులు విడిపోయి ఓటర్లంతా తమకే పట్టం కట్టాలనే స్థిర నిర్ణయాన్ని తీసుకోబోతున్నారని స్పష్టం చేస్తున్నారు. షడ్రుచులు కలిస్తేనే ఉగాది పచ్చడికి అర్థమని, అలాగే పాలనలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తూ, సకల రంగాలను తిరిగి గాడినపెట్టేది కూటమి ప్రభుత్వమేననే నిర్ణయానికి ఓటర్లు వచ్చేశారని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జగన్ హామీలు.. నీటి మూటలు

- నీటి పథకాలను పూర్తి చేయడంలో విఫలం
- మొండిచేయి చూపిన జగన్ సర్కార్
- పల్నాడు కరువు నివారణ పథకానికి నిధులు ఇవ్వలేదు
- తీరని తాగు.. సాగు నీటి వెతలు
- జగన్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఏమి సమాధానం చెబుతారో ?

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పల్నాడు జిల్లాలోని నీటి పథకాలను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన తాగు, సాగు నీటి పథకాల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిధుల విడుదలపై ప్రభుత్వం చేతులెత్తేసింది. వాటర్ గ్రిడ్‌పైనా నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. దశాబ్దాల నాటి కల వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మాణం కలగానే మిగిల్చింది. ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఈ పథకానికి శంకుస్థాపనతో సరిపెట్టారు. పల్నాడు కరువు పథకం పనుల ఊసే లేదు. బుగ్గవాగు రిజర్వాయర్ సామర్థ్యం పెంపు కాగితాలకే పరిమితమైంది. తన పాలనలో నీటి పథకాలను పూర్తి చేయని జగన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చి జిల్లా వాసులకు ఏమి సమాధానం చెబుతారని రైతులు, బాధిత ప్రజలు నిలదీస్తున్నారు.

గోదావరి జలాలు తరలింపు చేస్తే..

ఈ ఏడాది జిల్లాలో సాగు నీటి కరువు విలయతాండవం చేసింది. దీనిని అధికమించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన గోదావరి జలాలు సాగర్ కుడికాలువకు తరలించే పథకాన్ని జగన్ పూర్తిగా అటకెక్కించారు. గోదావరి జలాల తరలింపు నాగార్జున సాగర్ కుడి కాలువ ఆయకట్టులో నెలకొనే సాగు నీటి సంక్షోభం నివారణకై గోదావరి పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా తొలిదశలో గోదావరి జలాలను కుడికాలువకు తరలించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పథకం రూపొందించింది. ఈ పథకానికి వైఎస్ఆర్ పల్నాడు కరువు నివారణ పథకంగా పేరు మార్చి నిర్మాణానికి ప్రభుత్వం 2020లో పనులను కాంట్రాక్టర్లకు అప్పగించింది. నిధుల విడుదలను విస్మరించింది. దీంతో భూసేకరణ నిలిచిపోవడంతో పంపుహౌస్ నిర్మాణపనులు ప్రారంభించి నిలిపివేశారు. టీడీపీ ప్రభుత్వం గోదావరి జలాల తరలింపు పథకానికి నిధులు మంజూరు చేసి టెండర్లు నిర్వహించడం, ఈ పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాలు అయకట్టు కుడి కాలువకు గోదావరి జలాలు అందించేందుకు పథకాన్ని నిర్మించడంలో జగన్ సర్కార్ విఫలమైందని చెప్పవచ్చు. రూ.6,360 కోట్లు నిధులు విడుదల చేయాల్సి ఉంది. నిధుల విడుదలపై ప్రభుత్వం స్పందించలేదు.



గోదావరి జలాల తరలింపు పథకం శంకుస్థాపన శిలాఫలకం

వరికపూడిశెలపై హడావుడి..

మాచర్ల నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యం కలిగిన వరికపూడిశెల ప్రాజెక్టును ఎన్నికలకు వినియోగించుకునే నేపథ్యంలో హడావిడిగా నవంబరు నెలలో శంకుస్థాపన చేసి నిధులు విడుదల చేయకుండా జగన్ చేతులు దులుపుకున్నారు. ఇంకా పర్యావరణ అనుమతులు కూడా లభించలేదు. వరికపూడిశెల ప్రాజెక్టు రెండు దశల్లో నిర్మాణం చేపట్టి వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి మండలాల్లో సాగు నీరు ఇచ్చేందుకు రూపొందించారు. ప్రాజెక్టును పూర్తి చేస్తే వెల్దుర్తి మండలంలోని 24,900 ఎకరాలు, దుర్గి, బొల్లాపల్లి మండలాల్లోని 48,236 ఎకరాలను సాగు నీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి పనులు ప్రారంభింపచేయడంలో మాచర్ల, వినుకొండ ఎమ్మెల్యేలు ఘోరంగా విఫలమయ్యారు.

మరో ఎత్తిపోతల..

గురజాల నియోజకవర్గంలో సాగు నీటి ఎద్దడి నివాణ కోసం తంగెడ, మాచవరం ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ స్థాయిలోనే పనులు నిలిచాయి. దాదాపు 21,473 ఎకరాలను సాగు నీరు అందించేందుకు ఈ పథకాలను రూపొందించారు. ఈ పథకాల పనులు సర్వే దశలోనే ఉన్నాయి.

వాటర్‌గ్రిడ్ పథకం..

జిల్లాలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రకటించిన వాటర్‌గ్రిడ్ పథకం నిర్మాణం చేపట్టలేదు. ఎంతో ఆర్భాటంగా ఈ పథకాన్ని జగన్ ప్రభుత్వం ప్రకటించి నిర్మాణం విస్మరించింది. వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణానికి రూ.1,200 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. 611 గ్రామాలకు నీరు అందించే ఈ పథకం నిర్మాణంపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్న విమర్శలున్నాయి.

బుగ్గవాగు సామర్థ్యం..

తాగు, సాగు నీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని తెలుగుదేశం ప్రభుత్వం బుగ్గవాగు అభివృద్ధికి రూ.202 కోట్లు మంజూరు చేసింది. బుగ్గవాగు సామర్థ్యాన్ని 3.5 టీఎంసీల నుంచి 7 టీఎంసీలకు పెంచుతామని ఆర్భాటంగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. నేటికి కార్యరూపం దాల్చలేదు.

జలజీవన్ మిషన్..

జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారం, ప్రతి వ్యక్తికి 55 లీటర్ల తాగునీరు అందించాలన్నది కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జలజీవన్ మిషన్ పథకం లక్ష్యం. బోర్ల నీటి సరఫరాను నిలిపి వేసి సాగర్ నీటిని అందించాలన్న దిశగా ఈ మిషన్ పనులు సాగుతున్నాయి. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.1500 కోట్ల వ్యయంతో తాగునీటి పథకాలను అభివృద్ధి చేసి బుగ్గవాగు నుంచి పైపు లైన్ ద్వారా నీటిని గ్రామాలకు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఇలా జల్‌జీవన్ మిషన్, వాటర్ గ్రిడ్ పథకాలు బుగ్గవాగు సామర్థ్యం పెంపుపై అధారపడి ఉన్నాయి. నీటి పథకాలు పూర్తి చేయలేక పోవడంపై జగన్ ఎన్నికల ప్రచారంలో జిల్లా వాసులకు ఏమి సమాధానం చెబుతారో చూడాలి.



సీఐ మంగారావుకు ఫిర్యాదు అందజేస్తున్న భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి శ్రీధర్

టీడీపీ కార్యాలయ దహనంపై ఫిర్యాదు

● ఎమ్మెల్యే శంకరరావు అనుచరులే నిందితులు : టీడీపీ నేతలు

క్రోసూరు, ఏప్రిల్ 8: క్రోసూరులో టీడీపీ కార్యాలయం దహనం ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని టీడీపీ పెదకూరపాడు ఇన్‌చార్జి, కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఇద్దరు వ్యక్తులను తమ కార్యకర్తలు గుర్తించారని, వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ సీఐ మంగారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై వీఆర్‌వో నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్టు క్రోసూరు ఎస్‌ఐ మహమ్మద్ షఫీ తెలియజేశారు. 7వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు టీడీపీ కార్యాలయం వద్ద వేసిన చలువ పందిరిని తగుల బెట్టినట్టుగా తమ దృష్టికి వచ్చిందని, ఆ సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నానని వీఆర్‌వో రిపోర్టు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.

ఎమ్మెల్యే అనుచరులే టీడీపీ కార్యాలయాన్ని తగుల బెట్టారు

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు అనుచరులు క్రోసూరులోని టీడీపీ కార్యాలయాన్ని తగులబెట్టారని టీడీపీ కార్యకర్తలు మన్నెం అనీల్, మన్నెం బ్రహ్మంలు సోమవారం పోలీసులకు ఫిర్యాదుచేశారు. వైసీపీకి చెందిన బొంతు రవీంద్రనాథ్‌చౌదరి, వడ్డె కృష్ణారెడ్డి అనే ఇద్దరు రెండు పెట్రోల్ బాటిళ్లతో కార్యాలయం మీదకు వచ్చారని, పెట్రోల్ చల్లుతుండగా తాము అడ్డుకోబోయామని, ఆసందర్భంలో తమను చంపుతామని బెదిరించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన కుమారుడు కళ్యాణ్‌లు ఉన్నారని, టీడీపీ కార్యకర్తల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య శాఖ లో డెప్యూటేషన్లు రద్దు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 8: కడుపులో నీళ్ల కదలకుండా లక్షలు కుమ్మరించి కోరుకున్న చోట ఉద్యోగ నియామకాలు (తాత్కాలిక బదిలీ) పొందిన వైద్య ,ఆరోగ్యశాఖ ఉద్యోగులపై పిడుగు పడింది. ఆ శాఖలోని అన్ని స్థాయిలో ఉన్న డెప్యూటేషన్లు(తాత్కాలిక బదిలీ) రద్దు చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం ఉదయం 11 గంటల లోపు డెప్యూటేషన్లు పొందిన ఉద్యోగులను వారి స్వంత ప్రదేశాలకు పంపివేయాలని ఆదేశించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 225 మంది ఉద్యోగులు డెప్యూటేషన్లు పై ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్నారు. వీరిలో చాలా మంది డాక్టర్లు, సీనియర్ అసిస్టెంట్‌లు, స్టాఫ్ నర్సులు, ఇతర కింది స్థాయి సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ పెద్దల అండదండలతో చాలా మంది సొంత స్థానాల్లో కాకుండా కోరుకున్న చోట విధులు నిర్వహించే విధంగా ఉత్తర్వులు పొందారు. చాలా మంది ఉద్యోగులు ఈ డెప్యూటేషన్లు కోసం లక్షల రూపాయలు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది.ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలతో ఆయా జిల్లాల అధికారులు ఆఘమేఘాల మీద డెప్యూటేషన్లు రద్దుకు జాబితాలు సిద్ధం చేస్తున్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ఇఫ్తార్‌లో ముస్లిం పెద్దలతో పెమ్మసాని, నసీర్‌లు

● ఇఫ్తార్ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని

● ముస్లింలకు అండగా నిలిచేది టీడీపీయే : నసీర్

గుంటూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ అని గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొన్నూరు రోడ్‌లోని బీ కన్వెన్షన్ హాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ ముస్లింల ఇఫ్తార్ ధావత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఉపవాస దీక్ష విరమణ, నమాజ్, దువా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నగరంలోని ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖురాన్ ఆవిర్భవించిన ఈ పవిత్ర మాసాన్ని రంజాన్‌గా ప్రవక్త ఆదేశాను సారం జరుపుకుంటారన్నారు. కఠిన ఉపవాస దీక్షలను అవలంబించడం ముస్లింల గొప్పతనమన్నారు. పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసంలో ఖురాన్‌లోని ఓర్పు, సహనం, దాన గుణం, కుల మతాలకు అతీతంగా సహపంక్తి భోజనాలుచేయడడమే విషయాలు తాను తెలుసుకున్నానన్నారు. అనంతరం గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను మైనారిటీలకు చంద్రబాబు నాయుడు అందించారని, టీడీపీ నాయకత్వంలో ముస్లింలకు భద్రత ఉందని, ఉంటుందని తెలిపారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి అనేక కార్యక్రమాలతో ముస్లింలకు అండగా నిలిచిన టీడీపీని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఎన్నికల కోడ్‌ను ఖాతరు చేయని జగన్ అండ్ కో

● యరపతినేని, ఎమ్మెల్సీ జంగా



విలేకరులతో మాట్లాడుతున్న యరపతినేని, ఎమ్మెల్సీ జంగా తదితరులు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 8: రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు కోరారు. సోమవారం పిడుగురాళ్లలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. యరపతినేని మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం జగన్, వైసీపీ నేతలు ఎన్నికల నిబంధనలను పట్టిం చుకోవడం లేదన్నారు. 'రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. తీసుకొస్తాం, లిఫ్ట్ ఇరిగేషన్‌లు లేవు.. ఏర్పాటుచేస్తాం' అని హామీలిచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు, ఆయన అనుచరగణంతో హత్యారాజకీయాలను ప్రోత్సహించారన్నారు. అలాగే వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గ పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలు ఎదురుచూ స్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి 25 ఎంపీలు, 151 ఎమ్మెల్యే స్థానాల్లో గెలుపొందితేనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఏ ముఖ్యమంత్రి పాలించినా అభివృద్ధిలో పోటీపడ్డారేకానీ అప్పులతో పోటీపడి రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టితోపాటు ఖనిజ సంపదలను జగన్‌అండ్‌కో దోచేస్తున్నారని, బడుగు బలహీనవర్గాలకు జగన్, వైసీపీ చేసిందేమీలేదని, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు అవసరం ఎంతో వుందని స్పష్టం చేశారు.



ఇఫ్తార్ వడ్డిస్తున్న శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి

రంజాన్ మాసం మానవాళికి ఆదర్శం

● ఇఫ్తార్‌లో కూటమి అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, ఏప్రిల్ 8: రంజాన్‌మాసం మానవాళికి ఆదర్శమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు అన్నారు. పట్టణంలోని తూర్పు బావి బజారులోని రెహమానియా మసీదులో నిర్వహించిన ఇఫార్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం భోజనం వడ్డించారు. అనంతరం లావు మాట్లాడుతూ ముస్లింలకు సరైన గుర్తింపు, సంక్షేమం అందించింది టీడీపీ మాత్రమే అన్నారు. మళ్లీ ఆయా సంక్షేమ పథకాలు అందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. విందులో సుమారు 3 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమంలో యాగంటి మల్లికార్జునరావు, ధారునాయక్, యెనుముల కేశవరెడ్డి, విద్యాదరణి మురళి, మందలపు రామకృష్ణ, బ్యుంగా లింగయ్య, మదార్, సుభాని, బాబుఖాన్, నాగూర్‌బాషా, షైన, జబ్బార్, అల్లాభక్షు, జానీబాషా, ఖాసీం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో న్యాయవాది మృతి

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 8: నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో న్యాయవాది నంబూరు కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్వరరావు మంగళగిరి, గుంటూరు కోర్టులలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. సోమవారం ఉదయం గుంటూరు కోర్టులో విధులకు హాజరయ్యారు. అనంతరం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీద తిరిగి వెళుతూండగా యూనివర్సిటీ వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టిం ది. ఈప్రమాదంలో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్వరరావు మృతికి గుంటూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

10, 11 తేదీల్లో ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరు మీదగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెంబరు. 07001 విజయవాడ-హుబ్లీ ప్రత్యేక రైలు ఈనెల 10న బుధవారం మధ్యాహ్నం 2.30కి బయలుదేరి 3.30కి గుంటూరు, 4.16కి నరసరావుపేట, 5.03కి వినుకొండ, మరుసటిరోజు ఉదయం 7.10కి హుబ్లీ చేరుకొంటుంది. నెంబరు. 07002 హుబ్లీ - విజయవాడ రైలు ఈ నెల 11వ తేదీన ఉదయం9.25కు బయలుదేరి రాత్రి 9.43కి వినుకొండ, 10.10కి నరసరావుపేట, 11.35కి గుంటూరు, అర్ధరాత్రి దాటాక 1గంటకు విజయవాడ చేరుకొంటుందన్నారు. అలానే నెంబరు. 07169 నరసపూర్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి రాత్రి 10.40కి గుంటూరు, 11.23కి సత్తెనపల్లి, 11.55కి పిడుగురాళ్ల, మరుసటి ఉదయం 4.50కి సికింద్రాబాద్ చేరుకొంటుందని తెలిపారు. ప్రతీ బుధవారం బయలుదేరే నెంబరు. 07695 సికింద్రాబాద్ - రామనాథపురం రైలుని ఈ నెల 10 నుంచి 24వ తేదీ వరకు, ప్రతీ శుక్రవారం బయలుదేరే నెంబరు. 07696 రామనాథపురం - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 12 నుంచి 26వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

సాగర్ కుడికాలువకు తాగునీరు ..

విజయపురిసౌత్, ఏప్రిల్ 8: తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి కాలువకు అధికారులు నీటిని విడుదల చేశారు. సోమవారం కృష్ణానది యాజమాన్య బోర్డు ఈఈ శివ శంకరయ్య పర్యవేక్షణలో 5, 7 గేట్ల నుంచి నీటిని ప్రాజెక్ట్ ఈఈ శ్రీహరి విడుదల చేశారు. రోజుకు 5500 క్యూసెక్కుల చొప్పున పది రోజులపాటు 5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళీధర్, జేఈ బాబుమియా పాల్గొన్నారు.

గంజాయి కేసులో

నిందితుడికి పదేళ్ల జైలు

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 8: ఇంట్లో గంజాయి నిల్వ ఉంచిన కేసులో మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామ శాంతిపాలెంకు చెందిన రామచంద్రపు బుల్లియ్య అనే నిందితునికి పదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ ఒకటవ అదనపు జిల్లా జడ్జి సీహెచ్ రాజగోపాలరావు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తెనపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రమేష్, ఎస్‌ఐ కే రవికుమార్‌లు 2017నవంబరు 22 మధ్యవర్తులతో కలిసి నిందితుడు బుల్లియ్య ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక గోనె సంచిలో 21.1 కిల్లో గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బుల్లియను నవంబరు 28న అరెస్టు చేశారు. కోర్టులో ఏపీపీ తన్నీరు సాంబశివరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. విచారణ అనంతరం బుల్లియ్య పై నేరం రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.1లక్ష జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

కిడ్నాప్ కేసులో

నిందితుడికి జీవిత ఖైదు

గుంటూరు(లీగల్), ఏప్రిల్8: వైద్య విద్యార్థినిని కిడ్నాప్‌చేసి తండ్రి నుంచి డబ్బు గుంజాలని చూసిన గ్యాంగ్‌లో నిందితుడైన కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన మంద రవి కు జీవిత ఖైదు విధిస్తూ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి రుద్రపాటి శరత్ బాబు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. విజయవాడ సూర్యారావుపేటలోని ఓ వైద్యుడి కుమార్తె ఎన్నారై మెడికల్ కళాశాలలో చదువుతుంది. ఆమె రోజు కళాశాలకు కారులో వచ్చి వెళ్ళేది. ఈ కారుకు పిన్నెబోయన ప్రసాద్ అనే వ్యక్తి డ్రైవర్‌గా పని చేసేవాడు. ఈ ప్రసాద్ తన స్నేహితులైన మంద రవి, ఉయ్యూరు ఆలీ, పరిమి నాగరాజు, రాణి మేకల వెంకన్న అనే వారితో కలిసి తమ యజమాని కుమార్తెను కిడ్నాప్ చేసి డబ్బు వసూలు చేయాలని పథకం రచించాడు. పథకంలో భాగంగా 2017 జూన్ 8న సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో మంద రవి ఉయ్యూరు ఆలీ పరిమి నాగరాజు వెంకన్నలు కారులో ఎక్కి ఆమెను బంధించి కిడ్నాప్ చేశారు. అనంతరం ఆమె తండ్రికి ఫోన్ చేసి రూ. 3కోట్లు డిమాండ్ చేశారు. వెంటనే ఆ యువతి తండ్రి పోలీసులను సంప్రదించాడు. పామర్రు వద్ద రోడ్డు ప్రక్కన ఆపివుంచిన కారును తాడికొండ ఎస్‌ఐ కేవీ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ముట్టడించారు. ఆ సమయంలో ఆలీ, నాగరాజు, వెంకన్నలు పరారీకాగా, మంద రవి, పిన్నిబోయిన ప్రసాద్‌లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మిగిలిన నిందితులకు గతంలోనే జీవిత ఖైదు పడింది. మంద రవి హైకోర్టును ఆశ్రయించటంతో కొంత జాప్యం జరిగింది. చివరకు అతనిపై విచారణ పూర్తికాగా సోమవారం జడ్జి పైవిధంగా తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నక్కా శారదామణి ఈ కేసులో ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

నగదు స్వాధీనం

గుంటూరు సిటీ,ఏప్రిల్ 8 : ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ.2,54,180 విలువ గల ఒక కారు, పార్టీ కీ చైన్స్, స్టిక్కర్లు, తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.51,000 నగదు, రూ.2,73,000 విలువ గల 45.5గ్రాముల ప్రిషియస్ ఐటమ్స్‌లను అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో గుంటూరు జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో ఏప్రిల్ 8 సాయంత్రం 6 గంటల వరకు రూ.2,00,49,180ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను అధికారులు సీజ్ చేశారు.

పాత నేరస్తుడి హత్య

● తాగిన మైకంలో వివాదం ● బీర్ సీసాతో తలపై కొట్టి హత్య..



హతుడు గోపి (ఫైల్)

పొన్నూరుటౌన్, ఏప్రిల్ 8 : తాగిన మైకంలో స్నేహితుల మధ్య చెలరేగిన వివాదం వారిలో పాత నేరస్తుడైన ఒకరి హత్యకు దారితీసిన ఘటన సోమవారం పొన్నూరు పట్టణంలో జరిగింది. 7వ వార్డు డీవీసీ కాలనీకి చెందిన యాజలి గోపి (38) మృతదేహాన్ని స్థానికులు కాలనీలోని డంపింగ్ యార్డ్ వద్ద గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన యువకుడు పాత నేరస్తుడు యాజలి గోపిగా గుర్తించారు. ఐతే గత రాత్రి యాజలి గోపి, మరో ముగ్గురు స్నేహితులు కాలనీలోని అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డు వద్ద మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో వారి మధ్య వివాదం చెలరేగగా గోపిని బీర్ సీసాతో తలపై కొట్టి హత్య చేసినట్లు భావిస్తున్నామన్నారు. హత్యకు గురైన గోపి భవన నిర్మాణ కార్మికుడు. వ్యసనాలకు బానిస కావటంతో భార్య, కుటుంబ సభ్యులు గోపికి దూరంగా ఉంటున్నారు. 2010లో క్యారం బోర్డు ఆట నేపథ్యంలో వివాదం చెలరేగి జరిగిన హత్య కేసులో గోపికి శిక్ష పడింది. 2022లో నత్ ప్రవర్తన కారణంగా గోపికి పర్మినెంట్ పెరోల్ లభించి తిరిగి పొన్నూరు వచ్చి ఒంటరిగానే ఉంటున్నాడు. అర్బన్ సీఐ పీ. భాస్కర్ పలు కోణాలలో దర్యాప్తు సాగిస్తున్నారు.

అమరావతి మద్దతుదారులని గెలిపించాలి

● 1574 వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు



తుళ్ళూరులో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

తుళ్ళూరు, ఏప్రిల్ 8: అమరావతి రాజధానికి మద్దతుగా నిలిచే పార్టీలను, వారి అభ్యర్థులను గెలిపించాలని రాజధాని అమరావతి ప్రాంత రైతులు విజ్ఞప్తి చేశారు. భావితరాల బంగారు భవిషత్‌కు అమరావతి నిర్మాణం, అభివృద్ధి ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. రాజధాని రాజధాని ఉద్యమానికి కొనసాగింపుగా రైతులు, కూలీలు, మహిళలు వారి ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోళనలు సోమవారం నాటికి 1574వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదే శాలను అమలుచేయని ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతా రన్నారు. టీడీపీ ప్రభుత్వమే కొనసాగి ఉంటే రాజధాని నిర్మాణంతో పాటు ఈప్రాంత రైతుల, ప్రజల, యువత భవిష్యత్తు బంగారు మయం అయి ఉండేదన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అమరావతిని చిట్టడవిని చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌ని విచ్చినం చేయటానికి ఆర్-5 జోన్ అని పెట్టి, రాజధాని ప్రాంతంతో సంబంధంలేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కుట్ర చేశారన్నారు. ఇప్పటికైనా అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.



భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఓటమి భయంతోనే ఆధారాలు మాయం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజం

చిలకలూరిపేటఅర్బన్, ఏప్రిల్8: తాడేపల్లిలో సిట్ కార్యాలయ ప్రాంగణంలో పెద్ద మొత్తంలో పత్రాలు దహనం చేయటం, అందులో హెరిటేజ్ పేరు ఉన్న పేపర్లు కూడా ఉండటంలో ఏదో భారీ కుట్ర దాగి ఉన్నట్లు చిలకలూరిపేట ఎన్డీఏకూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తంచేశారు. పట్టణంలోని 8, 9, 11 వార్డుల కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నేతలతో సోమవారం పుల్లారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్ గ్యాంగ్ ఆధారాలు మాయంచేసే పనిలో పడిందన్నారు. కాగితాలు కాల్చి, ఆధారాలు మాయం చేసినంత మాత్రాన చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. వివిధ సర్వే సంస్థల మొదలు సొంత నిఘా విభాగం నివేదికల ప్రకారం రాష్ట్రంలో వైసీపీ ఓటమి ఖాయమని స్పష్టపరుచుకున్న జగన్ ఆయన అక్రమాలను వెలుగులోకి రాకుండా చేయటంకోసం బరితెగించి ప్రవర్తిస్తున్నాడని మండి పడ్డారు. సీఐడీ, సిట్‌లతో విపక్షాలను వేధించిన జగన్ ప్రభుత్వం ఇప్పుడు ఆ కార్యాలయాల్లోనే వివిధ ఆధారాలను మాయంచేసే పనిలో నిమగ్నమైందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే వాటన్నింటిపై దర్యాప్తు చేయిస్తామన్నారు. క్రోసూరులో భాష్యం ప్రవీణ్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అనంతరం 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బ్రోచర్లను పుల్లారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో ఉపాధ్యాయుడు వెంకటశివరామకృష్ణ వర ప్రసాద్, వలంటీర్

ఎన్నికల నిబంధనలు భేఖాతరు

● వైసీపీ సమావేశంలో ఉపాధ్యాయుడు, వలంటీరు

రేపల్లె, ఏప్రిల్ 8 : అభ్యర్థుల ఎన్నికల కార్యక్రమాలలో ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనరాదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా వైసీపీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలలో యథేచ్ఛగా పాల్గొంటున్నారు. శనివారం సాయంత్రం రామకోటిపేట రామాలయం పక్కనగల కల్యాణమండపంలో వైసీపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరం మండలం బోరుమాదిగపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మన్నెం వెంకట శివరామకృష్ణ వరప్రసాద్ పాల్గొన్నాడు. అలాగే నగరం మండలం అద్దంకివారిపాలెంకు చెందిన వలంటీర్ కేసన చైతన్య అంకమ్మతిరుమలరావు కూడా పాల్గొన్నారు. తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని తీర ప్రాంతవాసులు కోరుతున్నారు.



సీఎంకి పంపాదానికి సిద్ధం చేసిన పూలను చూపిస్తున్న బాధితులు

పువ్వులు పంపాం.. పరిహారం ఇవ్వండి

● సీఎంకు అగ్రిగోల్డ్ మృతుల కుటుంబాలు విజ్ఞాపన

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 8: అగ్రిగోల్డ్ సంస్థ చేసిన మోసం కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం పువ్వుల్లో పెట్టి ఇంటికి పంపుతానని ఐదేళ్ళ క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహనహన్ రెడ్డి ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని, తక్షణమే ఆ హామీని నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అగ్రిగోల్డ్ బాధితులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ... బాధిత కుటుంబాలచే సీఎం క్యాంపు కార్యాలయానికి పూలను పార్శిల్ ద్వారా పంపించారు. అనంతరం ముప్పాళ్ల మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఇంతవరక న్యాయం దక్కక పోవడం శోచనీయమన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం దక్కని పక్షంలో పది లక్షల పైచీలకు ఉన్న బాధిత కుటుంబాల్లోని 40లక్షల ఓట్లు వైసీపీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఉగాది సందర్భంగా పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను తమ అసోసియేషన్ ప్రతినిధులు కలువనున్నట్లు తెలిపారు. . కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మహిళా నాయకురాలు దేవి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామపంచాయితీ పరిధిలోని పోస్టుమ్యాన్ షేక్ శిలార్ ఇటీవల ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వ ఉద్యోగి ఒక పార్టీకి కొమ్ము కాయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శిలార్‌ను విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. - **వినుకొండ,**

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	154, 163,174
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

1,29,547 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 1,40,056 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,29,547 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 90,599 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18300
నెంబరు. 5	9000	14000
273	9000	12000
341	8000	16000
4884	11000	13000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19500
బ్యాడిగి	9000	16000
దేవనూరు డీలక్స్	8000	16500
తెల్లకాయలు	5000	11000



ఇఫ్తారు కార్యక్రమంలో మాట్లాడుతున్న యరపతినేని

ముస్లింలను ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదు

● ఇఫ్తార్ కార్యక్రమంలో గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని

గురజాలటౌన్, ఏప్రిల్ 8: ముస్లింలను ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదని గురజాల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని షాదీఖానాలో జరిగిన ఇఫ్తారు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ.. టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకుందని, టీడీపీ అధికారంలోకి రాగానే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తారని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ దుష్ప్రచారాన్ని ముస్లింలు నమ్మవద్దన్నారు. వైసీపీ నేతలు మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. కానీ టీడీపీ ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఇస్లాం బ్యాంకు ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు, యువతకు విదేశీ విద్యతోపాటు అంక్షలు లేని దుల్హాన్ పథకం అమలు చేస్తామన్నారు. గురజాల నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలతోపాటు తన సొంత పథకాలను అమలుచేసి ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. గురజాల ఎమ్మెల్యేగా యరపతినేని గెలిచారంటే ప్రతి కుటుంబంలో అన్న, తమ్ముడు ఎమ్మెల్యేగా గెలిచినట్టే అన్నారు. ఏ ఆపద వచ్చినా ఏ సమయంలోనైనా తన ఇంటికి రావొచ్చన్నారు. రానున్న ఎన్నికల్లో తనతో నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అనంతరం ముస్లింలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జయహో బీసీ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

బీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన వైసీపీ

● జయహో బీసీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా

మాచవరం, ఏప్రిల్ 8: సీఎం జగన్ వైసీపీలో బీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని, బీసీలకు పదవులిచ్చినా, వారికీ ఏ అధికారాలు లేకుండా చేశారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆరోపించారు. సోమవారం మండలంలోని మోర్జంపాడు గ్రామంలో జరిగిన 'జయహోబీసీ' సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక టీడీపీ నేత పాశం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో రెండుసార్లు తాను బీసీగా గెలిచినప్పటికీ నీకు సీటు ఇవ్వమని మొఖాన చెప్పి అవమానించారన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలను అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. ఎన్టీ రామారావు నుంచి చంద్రబాబునాయుడు వరకు అనేక రకాల సంక్షేమ పథకాలు బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా ఒక స్థాయిలో నిలబెట్టాయన్నారు. రానున్న సాధారణ ఎన్నికలలో ఉమ్మడి కూటమి గెలుపొందడం ఖాయమని, గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు టీ. వెంకటేశ్వర్లు, ఎన్.శ్రీనివాసరావు, వై.వెంకటరావు, బీ. శ్రీను, టీ.వీరస్వామి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రామారావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మరెడ్డి

టీడీపీ మేనిఫెస్టోను వివరించండి

● కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు

మాచర్లటౌన్, ఏప్రిల్ 8: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లండి.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రూపొందించిన సూపర్ 6 పథకాలను వివరించాలని ఉమ్మడి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. సోమవారం పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ నేతలతో ఆయన సమావేశమై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకం కావాలన్నారు. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించి చైతన్యం తీసుకురావాలన్నారు. అలాగే వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఉమ్మడి మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నేతలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ ఓట్లు, డెత్‌లను గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కష్టించి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధారునాయక్, కుర్రి శివారెడ్డి, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, కొమెర దుర్గారావు, గుమ్మడి నాసరయ్య, నక్షత్రపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన దుర్గి సొసైటీ ప్రెసిడెంట్ రామారావు

దుర్గి మండల సొసైటీ ప్రెసిడెంట్, వైసీపీ నేత కటకం రామారావు సోమవారం ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో ఉమ్మడి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీకృష్ణ దేవరాయలు, ఉమ్మడి మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు పార్టీ కండువాను కప్పి రామారావును సాదరంగా ఆహ్వానించారు. అలాగే కారంపూడి మండలం నరమాలపాడు చెందిన పలువురు టీడీపీలో చేరారు.

జగన్ సీఎం కావడం చారిత్రాత్మక తప్పిదం

● మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, ఏప్రిల్ 8: జగన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం చారిత్రక తప్పిదమని, రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ వంటి దుర్మార్గుడు, ఆర్థిక నేరగాడు రాష్ట్రానికి సీఎం కావడం చారిత్రాత్మక తప్పిదమన్నారు. ఈ అసమర్థుడి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అక్రమ మైనింగ్ ద్వారా దోచుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో కనీసంగా తాగునీరు అందించలేకపోతున్నారన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ పేరుతో డ్రామాలు చేస్తున్నారన్నారు. సమావేశంలో వెంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మంజుల అంజి, కృష్ణవేణి, జనసేన జిల్లాకార్యదర్శి పులి హరి, అధికార ప్రతినిధి ప్రసాద్, బూసా రామాంజినేయులు, బీజేపీ కన్వీనర్ గుమ్మడి నారసయ్య యాదవ్, కోకన్వీనర్ పోకూరి కాశీపతి, పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, రూరల్ అధ్యక్షుడు బ్రహ్మం యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు నగరంలో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగను సత్తెనపల్లి పట్టణానికి చెందిన పలువురు మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. - సత్తెనపల్లి

అభివృద్ధికి.. అరాచకానికి మధ్య పోటీ

● రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరం

● కూటమి సభ్యులు, ముఖ్యుల సమావేశంలో యరపతినేని, జంగా



సమావేశంలో మాట్లాడుతున్న గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 8: ఐదేళ్ల అరాచకానికి.. టీడీపీ చేసిన అభివృద్ధికి మధ్యే రానున్న ఎన్నికల్లో పోటీ జరుగనుందని గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పిడుగురాళ్లలో టీడీపీ బూత్ కన్వీనర్లు, ఇన్‌చార్జిలు, జనసేన, బీజేపీ నేతల సమావేశంలో యరపతినేనితోపాటు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు మేరకు టీడీజీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడం ఎంతో అవరరం అన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులను కాజేశారని, ఇక ప్రైవేటు ఆస్తులు కాజేసేందుకే రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తెచ్చారన్నారు. 28 ఏళ్ల క్రితం నేను, జంగా టీడీపీ కుటుంబ సభ్యులమేమని, తాము ఎమ్మెల్యేలుగా వున్న సమయంలో చేసిన అభివృద్ధే తప్ప వైసీపీ చేసిందేమీ లేదన్నారు. 28 ఏళ్ల తర్వాత సొంతింటికి వచ్చిన జంగాతో కలిసి మనస్ఫూర్తిగా పనిచేస్తామని, స్థానిక సంస్థల పదవులలో అందరికీ సమప్రాధాన్యం ఇచ్చేలా నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసీపీలో బీసీలకు గౌరవం లేదని, అవమానకరంగా మాట్లాడిరా ఎంతో భరించి ఇన్నాళ్లు వున్నానని అన్నారు. ఎన్టీ రామారావు కాలం నుంచే స్ఫూర్తితో బీసీలకు టీడీపీలో ఎంతో గౌరవం వుండేదన్నారు. వైసీపీలో ప్రకటనలకు, ఓటు బ్యాంక్‌కే తప్ప బీసీలకు ఎటువంటి న్యాయం జరుగదని, ఆత్మగౌరవం వున్న బీసీ సామాజికవర్గాలు ఎవరూ వైసీపీలో కొనసాగరన్నారు. పదవులిచ్చి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వైసీపీ సంస్కృతి వుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అయినా బైరెడ్డి సిద్ధార్థరెడ్డిదే పెత్తనమని అన్నారు. గురజాలలో మాత్రం తనకు జరిగిన అన్యాయం మరొక బీసీకి జరుగకూడదనే పార్టీని వీడినట్లు జంగా స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాసు తనను ఎంతో అవమానించారని, పల్నాడులో మా ఇద్దరి కలయికతో అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం పార్టీ నాయకులు యరపతినేని శ్రీనివాసరావును, జంగా కృష్ణమూర్తిని సన్మానించారు. ఈ సమావేశంలో డాక్టర్ కర్నాటి వరలక్ష్మీ, కటకం అంకారావు, తురకా వీరస్వామి, మునగా నిమ్మయ్య, గండికోట వెంకటేశ్వర్లు, హనుమంతరావు, సయ్యద్ అమీర్‌అలి, మల్లెల ఆదినారాయణ, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కొమ్మినేని రామచంద్రరావు, వనజా సాంబశివరావు, బెల్లంకొండ భద్రి, అడపా శ్రీను, కామిశెట్టి రమేష్, యేలూరి శశి, బడిదెల శ్రీను, ఆలేటి మల్లిఖార్జునరావు, వేముల సాంబశివరావు, పణితి రవి, పిల్లి చెన్నారావు, ముశ్యం శ్రీను, మల్లేశ్వరి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు ..

దాచేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన 20 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ గ్రామ సర్పంచ్ వీర్ల రామకోటయ్య, బొరిగొర్ల వీరయ్య, వీర్ల పెదపుల్లయ్య, శ్రీనివాసరావు, సైదులు, లక్ష్మీ, రమాదేవి, రమణ, నాగరాజు, గుర్రంవెంకటేశ్వర్లు, వాకడావత్ హనుమానాయక్‌తో పాటు మరికొందరిని పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన కాపు సామాజికవర్గం నుంచి 15 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఉల్లి వీరేశ్వరరావు, భద్రయ్య, కూరాకుల నరసింహారావు, కొండా, శ్రీను, రామారావు, సైదులు, హరి, త్రిపురమళ్ల రామయ్య, మరికొందరికి యరపతినేని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో బెల్లంకొండ భద్రి, వేముల వినోద్‌రెడ్డి, తంగెళ్ల శ్రీనివాసరావు, వీరశేఖర్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనురెడ్డి, గుర్రం నరసింహారావు, శ్రీనివాసరావు, చికెన్ జానీ బాష, మాదినపాడు జాని, తోట అప్పయ్య, వెంకటేశ్వర్లు, ఆదెమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన రామాపురం నేతలతో యరపతినేని శ్రీనివాసరావు

ఓర్వలేని తనంతోనే ఈ దుష్ట చర్యలు..



విలేకరులతో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి శ్రీధర్

● పార్టీ కార్యాలయ దహనం శంకరరావు పిరికిపంద చర్య

● నిందితులను అరెస్టు చేయకపోతే తీవ్ర పరిణామాలు

● భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

● క్రోసూరులో కూటమి నేతల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

క్రోసూరు, ఏప్రిల్ 8 : క్రోసూరులో చంద్రబాబు నాయుడు ప్రజాగళం రోడ్‌షో విజయవంతం కావడాన్ని ఓర్చుకోలేని వైసీపీ నేతలు దుష్టచర్యలకు పాల్పడుతున్నారని, ఇందులో భాగంగానే టీడీపీ కార్యాలయాన్ని దహనం చేశారని, ఇది ముమ్మాటికి వైసీపీ నేతల చేసిన పనేనని పెదకూరపాడు టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లు ఆరోపించారు. క్రోసూరులో నియోజకవర్గ టీడీపీ కార్యాలయాన్ని దహనం చేసినందుకు నిరసనగా టీడీపీ మిత్ర పక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఇక్కడ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజక వర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది కార్యకర్తలు, నాయకులు నిరసన ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ర్యాలీలో టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ సంగం డెయిరీ చైర్మన్ కిలారి రాజన్ బాబు పాల్గొన్నారు. భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ తమ పార్టీ కార్యాలయం తగల బెట్టిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అమరావతిలో వైసీపీ వారు వారి పార్టీ కార్యాలయాన్ని వారే తగుల బెట్టుకొని ఏ మాత్రం సబంధం లేని టీడీపీ వారిని అరెస్టు చేయించారన్నారు. ఇప్పుడు టీడీపీ కార్యాలయాన్ని తగల బెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. టీడీపీ కార్యాలయం దగ్గం దుశ్చర్యకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను తమ పార్టీ కార్యకర్తలు గుర్తించారని, పోలీసులకు కూడా వారి గురించి సమాచారం ఇచ్చామని, వెంటనే వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి వారిని అరెస్టు చేయాలన్నారు. ఈ చర్యను మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పిరికి పంద చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనలో నిందితులను అరెస్టు చేయక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో జనసేన, బీజేపీ నాయకులు పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుంటూరులో నర్సు ఆత్మహత్య

● ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం ..

గుంటూరు, ఏప్రిల్ 8: స్థానిక కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డితోట నాలుగో లైనులో నివాసం ఉంటున్న నర్సు కోట భూమిక (23) ఇంజక్షన్ చేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొత్తపేట సీఐ అన్వర్‌బాషా తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంకొండ మండలం పులిచింతల గ్రామానికి చెందిన కోట భూమిక ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తూ రామిరెడ్డి తోట నాలుగో లైనులో గది అద్దెకు తీసుకుని ఉంటుంది. ఆమెకు కాంపౌండర్‌గా పనిచేసే యువకుడితో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. శనివారం రాత్రి తన స్నేహితురాలికి 'రేపు నేను ఉంటానో లేదో.. ఇదే చివరి మెసేజ్ కావచ్చు.. గుడ్‌నైట్' అంటూ మెసేజ్ పెట్టి ఓ ఇంజక్షన్ తీసుకొని గదిలో ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె సోదరుడు సాగర్ ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం భూమిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రేమ వ్యవహారమే కారణమై ఉంటుందని అనుమానిస్తున్నారు.

భట్రుపాలెంలో మద్యం స్వాధీనం

దాచేపల్లి, ఏప్రిల్ 8: అనుమతిలేని తెలంగాణ మద్యాన్ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా గురజాల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ స్వాధీనం చేసుకున్నారు. సోమవారం దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామంలో ద్విచక్ర వాహనంపై గోతాలలో తీసుకెళ్తున్న 375 ఎంఎల్ 48 బాటిల్స్, 180 ఎంఎల్ 48 బాటిల్స్ పట్టుకున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎక్సైజ్ అధికారులను చూసి బండి వదిలి పారిపోయారు. అక్కడే వున్న మహిళ బాణావత్ సుజాతను అరెస్టు చేశారు. నిందితులు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటజిల్లా తలమేట తండాకు చెందిన భూక్యా శివనాయక్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేయాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు

బెల్లంకొండ, ఏప్రిల్ 8 : బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్‌పాలెం, రామాంజనేయపురం గ్రామాల్లోని వైసీపీకి చెందిన 30 కుటుంబాల వారు ఆపార్టీని వీడి సోమవారం క్రోసూరు టీడీపీ కార్యాలయంలో పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి ప్రవీణ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధితో అన్నివర్గాల ప్రజల సంక్షేమం సాకారమవుతుందన్నారు. టీడీపీలో చేరిన వారిలో మన్నె సుల్తాన్‌పాలెం గ్రామానికి చెందిన ఏసుదానం, అబ్రహం, ఏసోబు, మరియదాసు, వెంకటేశ్వర్లు, వీరితో పాటు పది కుటుంబాలు, రామాంజనేయపురం గ్రామానికి చెందిన చంద్రా నాయక్, రమేష్, శంకర్, రామకోటి, బాలూ నాయక్, వినయ్ నాయక్, ఆంజనేయులు నాయక్, వారితో పాటు మరో పది కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కల వెంకట రామిరెడ్డి, వెలగాల హనుమంతరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు, అక్కల శ్రీనివాసరెడ్డి టీడీపీ నేతతలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ ప్రార్థనల్లో భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, ఏప్రిల్ 8 : పెదకూరపాడులో సోమవారం రాత్రి ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి సత్ప్రవర్తనలో నడవటానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని, సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్ష ప్రార్థనలు, మనుషుల్లో ప్రేమ, సోదర భావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించటమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగు మహిళా నేత పఠాన్ నూర్జహాన్, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎంపీపీఎస్ వర ప్రసాదు, అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మిలటరీ మౌలాలి, మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, బాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, ముస్లిం మైనార్టీ నేతలు షేక్ ముంతాజ్, షేక్ హోటల్ రఫీ, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ అజ్మల్లా, షేక్ దిలీప్, షేక్ ఫర్వేజ్, పఠాన్ షబ్బీర్, షేక్ సినిమా హాల్ నజీర్, షేక్ పెద ఒడ్డెగ తదతరులు పాల్గొన్నారు. ముస్లిం అధిక సంఖ్యలో ఈ ఇఫ్తార్ లో పాల్గొన్నారు.



పెదకూరపాడులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ నియోజక వర్గ అభ్యర్థి బాష్యం ప్రవీణ్

ప్రవీణ్, లావులను గెలిపించాలి

రానున్న ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను గెలిపించాలని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. పెదకూరపాడులో సోమవారం ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి తిరిగి సూపర్ - 6 పథకాల గురించి వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీఎంగా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఆమె వెంట బంధువులు బాష్యం కళ్యాణి, పఠాన్ నూర్జహాన్ తదితరులు ఉన్నారు.

చల్లగరిగలో 'మన ఇంటికి మన భాష్యం ప్రవీణ్'

అచ్చంపేట : మండలంలోని చల్లగరిగ గ్రామంలో సోమవారం మన ఇంటికి మన భాష్యం ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపు లేటి పాపిరెడ్డి ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ బంధువులు గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోలోని సూపర్ - 6 పథకాల గురించి వివరించారు.



కొల్లిపర కాశీ విశ్వనాథంతో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

● సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

● పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

సత్తెనపల్లి, ఏప్రిల్ 8 : పట్టణంలోని చిరు వ్యాపారులకు, వ్యాపారులకు అండగా ఉంటానని సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన కూటమి నేతలతో కలసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ దుకాణాల వద్దకు వెళ్ళి వ్యాపారులతో, ప్రజలతో మాట్లాడారు. మునిసిపల్ మాజీ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం షాపు వద్దకు వెళ్లి కొద్దిసమయం కూర్చొని ఆయనతో పలు అంశాల గురించి మాట్లాడారు. అనంతరం కన్నా మాట్లాడుతూ- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిరు వ్యాపారస్తుల అభ్యున్నతికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను గెలిపించాలన్నారు. పర్యటనలో కన్నా వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం, మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, మదమంచి రాంబాబు, పూజల వెంకట కోటయ్య, తొరటి వెంకటరావు, గుజ్జర్లపూడి స్టాలినీ, ముత్తినేని నరేంద్ర, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

కన్నాను కలసిన మాదిగ ఉద్యోగ సంఘ నాయకులు

టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను సోమవారం మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు కూచిపూడి కృపారావు, టీడీపీ యువ నాయకులు కూచిపూడి శ్రీకాంత్, టీడీపీ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొక్కా సంగీతరావులు సోమవారం ఆయన కార్యాలయంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

సత్తెనపల్లి నియోజక వర్గంలో ప్రైవేట్ హాస్పటల్స్‌లో పని చేసే కాంపౌండర్స్, నర్సుల వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు పలువురు తమ సమస్యలను కన్నా దృష్టికి తీసుకు వెళ్ళారు. అనంతరం కన్నాను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

దమ్మాలపాడులో కన్నా నాగరాజు ప్రచారం

టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడులో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నేతలో కలసి ఇంటింటికి వెళ్ళి ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కన్నా లక్ష్మీనారాయణను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పున్నమ్మ మృతి టీడీపీకి తీరని లోటు

రాజుపాలెం: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన సులగా పున్నమ్మ(85) మృతి టీడీపీకి తీరని లోటని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఉప్పలపాడు గ్రామంలోని టీడీపీ నేత సులగా వెంకటప్పారావు తల్లి పున్నమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గ్రామానికి వచ్చి పున్నమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.

టీడీపీ కార్యాలయం దహనం పిరికిపంద చర్య

క్రోసూరులో వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యాలయాన్ని దహనం చేయటం పిరికిపంద చర్యయని కన్నాలక్ష్మీనారాయణ అన్నారు. క్రోసూరులో చంద్రబాబు ప్రజాగళం సభ విజయవంతం కావటంతో ఓర్చుకోలేని వైసీపీ అల్లరిమూకలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని, వారిని తక్షణమే అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కన్నా డిమాండ్ చేశారు.

24 మంది వలంటీర్లు రాజీనామా

రాజుపాలెం, ఏప్రిల్ 8: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన 24 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వారు రాజీనామా పత్రాలను ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన్నట్లు వలంటీర్లు వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, తదితర సామగ్రి అప్పగించినందున వారి రాజీనామాలను అమోదిస్తున్నట్లు చెప్పారు.

టీడీపీ కార్యాలయ దహనం దుర్మార్గం

బెల్లంకొండ, ఏప్రిల్ 8 : క్రోసూరు టీడీపీ కార్యాలయాన్ని వైసీపీ మూకలు దహనం చేయటం దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ అన్నారు. సోమవారం ఆయన బెల్లంకొండ టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాగళం యాత్ర విజవంతం కావడంతో ఓర్చేకోలేని వైసీపీ మూకలు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అమరావతి : నెల రోజులలో అధికారం కోల్పోబోతున్నప్పటికి వైసీపీ నేతల అరాచకాలు అపడం లేదని టీడీపీ పార్లమెంటరీ నియేజకవర్గ మహిళా ప్రధానకార్యదర్శి నాగలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక టిడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగలక్ష్మి మాట్లాడుతూ క్రోసూరులోని టీడీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శంకరరావు అనుచరులు దహనం చేసినా పోలీసులు ఆ వైపుగా చర్యలు తీసుకోక పోవడం సరికాదన్నారు. ఎన్ని కుట్రలు చేసినప్పటికి రానున్న ఎన్నికలలో భాష్యం ప్రవీణ్ గెలుపొందటం ఖాయం అన్నారు. సమావేశంలో బాలరాణి, సరస్వతి, శివకుమారి, అంజలి, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పోలీసుల కవాతు

మాచవరం, ఏప్రిల్ 8: మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం ప్రత్యేక పోలీసులు బలగాలు కవాతు నిర్వహించారు. మోర్జంపాడు, కొత్త గణేశునిపాడు, మల్లవోలు గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించి ఎన్నికల నియమ నిబంధనల ప్రచారం నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐ అమీనుద్దీన్ మాట్లా డుతూ.. రానున్న ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వైసీపీ కోసం ఆస్తులు అమ్ముకున్నాం

● గృహ సారథి ధూపాటి రాజకుమారి


సీఎంకు తమ పరిస్థితిని వివరిస్తున్న రాజకుమారి

నూజెండ్ల, ఏప్రిల్ 8: వైసీపీ కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి ఆస్తులు అమ్ముకొని అప్పుల పాలయ్యామని 2014లో జడ్పీటీసీగా పోటీచేసిన అభ్యర్థి, గృహసారధి ధూపాటి రాజకుమారి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం ఐనవోలులో బస్సు ఆగిన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వద్దకు వెళ్ళి పార్టీలో తమకు జరుగుతున్న అన్యాయంపై ఆవేదనను రాజకుమారి వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో గ్రామ సర్పంచ్‌గా తమ మామ ధూపాటి రాజారావు రెండుసార్లు, అత్త కాంతమ్మ ఒకసారి పని చేశారని, తమ మామయ్యకు పార్టీలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా పదవి మాత్రమే ఇచ్చారని, తమకు కనీస గుర్తింపు గాని, గౌరవం గాని దక్కలేదన్నారు. గ్రామ అభివృద్ధికి చేసిన పనులకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో ఏడు ఎకరాల పొలం అమ్ముకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబం నుంచి ధూపాటి రవీంద్రబాబు వైసీపీలో విద్యార్థి విభాగంలో రాష్ట్ర కమిటీలో సభ్యుడిగా పనిచేసినా పార్టీ నుంచి నేడు మద్దతు కరువైందన్నారు. కుమారుడు 2014లో అనారోగ్య సమస్యలతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న సమయంలో నూజెండ్ల మండల జడ్పీటీసీగా పోటీ చేయాలని పార్టీ నాయకులు కోరటంతో ఆర్థిక భారమవుతుందని తెలిసినా పార్టీపై అభిమానంతో పోటీ చేశామన్నారు. తమ కుటుంబం త్యాగాలను నాయకులు విస్మరించారన్నారు. తమకు తగు న్యాయం చేయాలని రాజకుమారి సీఎంకు విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ ఆంక్షలతో వాహనదారులకు ఇక్కట్లు

మండలంలోని చింతలచెరువు నుంచి వినుకొండ మార్గంలో సోమవారం నిర్వహించిన మేమంతా సిద్ధం సీఎం జగన్మోహన్‌రెడ్డి బస్సుయాత్రలో పోలీసులు గ్రామగ్రామాన ట్రాఫిక్‌ను నిలిపివేయటంతో వాహ నదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సీఎం కాన్వాయ్ వెళ్ళిన అనంతరం అర్ధగంటకుపైగా వాహనాలు వెళ్ళకుండా పోలీసు బలగాలతో ట్రాఫిక్‌ను నిలిపివేశారు. దీంతో మండుటెండల్లో రోడ్డుపై ఉండటంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు.

పీవోలు బాధ్యతతో పనిచేయాలి: కలెక్టర్ శివశంకర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివ శంకర్, పక్కన జేసీ శ్యాంప్రసాద్

నరసరావుపేట, ఏప్రిల్ 8: సార్వత్రిక ఎన్నికల్లో పీవోలు (ప్రిసైడింగ్ అధికారులు) బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం పీవోలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణను ఇచ్చే కార్యక్రమంపై ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ జరిగే రోజున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ప్రతికూల పరిస్థితులు ఏమైనా ఎదురైతే చాకచక్యంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు విధిగా డైరీలను ఎప్పటికప్పుడు రాసుకోవాలన్నారు. ఈవీఎంలలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా దానికి సంబంధించిన కమాండ్స్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్‌స్టేషన్‌కు చేరుకున్న వెంటనే అక్కడ సదుపాయాలను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ మేనేజ్‌మెంట్, ర్యాంపు తాగునీటి వసతి సౌకర్యాలు ఉన్నాయా లేదా గుర్తించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన విధంగా పోల్ డే మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను జాగ్రత్తగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

పల్నాడు ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8: కొత్త ఆశలు, కోటి ఆకాంక్షలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ప్రజలందరికీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్త సంవత్సరం రాష్ట్ర ప్రజలను నిర్బంధాలు, నిరంకుశత్వం నుంచి స్వేచ్ఛ వైపు, విధ్వంసం నుంచి అభివృద్ధి, సంక్షేమంవైపు నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అధికారం, ఆధిపత్యం చెలాయించే వారు కాదని, నిజమైన ప్రజా సేవకుల్ని ఆచితూచి ఎన్నుకోవాని ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు. రానున్న కూటమి ప్రభుత్వంలో ప్రతి ఉగాదికి ఇంతకు మించిన సంక్షేమం, సంతోషాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. చంద్రబాబు సారథ్యమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు.

ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం

● పారిశుధ్య కార్మికులతో డాక్టర్ అరవిందబాబు


భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం మల్లమ్మ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులతో సోమవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, భవన నిర్మాణరంగ కార్మికులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక కొత్త ఇసుక పాలసీతో భవన నిర్మాణరంగం కుదేలైందని, ఉపాధిలేకుండా ఇల్లు గడవక కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని వాపోయారు. విపత్కర పరిస్థితులలో ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందించాలని వేడుకున్నారు. అనంతరం డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి చంద్రన్న బీమాను అమలు చేస్తామని, ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఎప్పుడూ పనిఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. భవన నిర్మాణ కార్మికుని సొంతింటి కలలు సాకారం చేసేలా ప్రభుత్వం రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు.

ఐజీని కలసిన ఎస్పీ

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 8: గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని పల్నాడు జిల్లా ఎస్పీ జీ బిందుమాధవ్ సోమవారం ఐజీ కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. పల్నాడు జిల్లాలో రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఐజీ త్రిపాఠి ఎస్పీ బిందు మాధవ్‌కు సూచించారు.

తాగునీరు విడుదల చేయాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే కాసు వినతి

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8: నాగార్జున సాగర్ కుడి కాలువకు నీరు వదిలినప్పుడు గురజాల నియోజకవర్గానికి తాగునీరు విడుదల చేయాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో కలెక్టర్, ఎస్ఎస్‌పీ ఎస్ఈలను ఆయన కలిశారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8: పేద ముస్లింలకు రంజాన్ తోఫా సోమవారం పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఎంఏఎం ఐటీఐ ప్రిన్సిపాల్ సయ్యద్ గౌస్ పంపిణీ చేశారు. 25 కుటుంబాలకు ఒక్కొకరికి రూ.2 వేలు విలువ చేసే మొత్తం రూ.50 వేలు విలువచేసే నిత్యావసర సరుకులు అందజేశారు. రంజాన్ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని సయ్యద్ గౌస్ అన్నారు.

బీసీలకు అండగా టీడీపీ ప్రభుత్వం

రొంపిచర్ల, ఏప్రిల్ 8: బీసీలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. మండలంలోని అలవాలలో జయహో బీసీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై వైసీపీ ప్రభుత్వం కల్లబొల్లి మాటలను చెబుతోందన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. అధికారంలోకి రాగానే బీసీ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, వేల్పుల సింహాద్రి యాదవ్, టీడీపీ నాయకులు పులుకూరి జగ్గయ్య పల్లెల నాగిరెడ్డి, గాడపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలను నట్టేట ముంచిన ఎమ్మెల్యే బొల్లా

జీవీ ఆంజనేయులు


పార్టీలోకి చేరిన వారిని ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

వినుకొండ, ఏప్రిల్ 8: నమ్మి ఓటువేసిన పేద ప్రజలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నట్టేట ముంచాడని పల్నాడు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్లో సోమవారం ఫిష్ మార్కెట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అవినీతి సొమ్ము చూసుకొని అహంకారం తలకెక్కిన బ్రహ్మనాయుడు కొమ్ములు వంచాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లడుతూ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు, ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మంచి మెజార్టీతో గెలుస్తారని బొల్లా అహంకారమే మెజార్టీతో గెలిపిస్తుందని తెలిపారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

బొల్లాపల్లి, ఏప్రిల్ 8: మండలంలోని వెల్లటూరులో వైసీపీకి చెందిన 40 కుటుంబాలవారు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావుల సమక్షంలో టీడీపీలో చేరారు. వెల్లటూరు నుంచి 40కుటుంబాలు, సోమ్లావాగు తండా నుంచి 30కుటుంబాలు, గంగుపల్లి నుంచి 20కుటుంబాలు, పలుకూరు, రామాపురం నుంచి 15కుటుంబాలు, మొత్తం 105 వైసీపీ కుటుంబాలు టీడీపీ చేరాయి. పార్టీలో చేరిన వారిలో పలుకూరు సర్పంచ్ బాపయ్య, పలువురు వైసీపీ కార్యకర్తలు చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జరపాల గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, హనుమానాయక్, పి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: పట్టణంలోని 2వ వార్డు వైసీపీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం దోమలగుండం ఎస్సీకాలనీ నుంచి 10 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని 27వ వార్డులో క్రిస్టియన్‌పాలెం అధికార పార్టీకి చెందిన 30 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. వీరికి శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్, జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.


టీడీపీలో చేరిన కళాకారులతో అరవిందబాబు

● పోట్లూరు (శావల్యాపురం), ఏప్రిల్ 8: మండలంలోని పోట్లూరు ఎస్సీ కాలనీలో వైసీపీకి చెందిన 10కుటుంబాల వారు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో ఆదివారం రాత్రి టీడీపీలో చేరారు. వినుకొండలోని గంగినేని పంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన మల్లికార్జునరావులు నూతనంగా పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ తీర్థం పుచుకొన్నవారిలో ఎస్సీ కాలనీకి చెందిన వంకాయలపాటి కోటి, విజయబాబు, మరియబాబు, అబ్రహం, పరిమి కోటయ్య, ఏసుపోగు యాకోబు, నాగేంద్రబాబు, అంగలకుర్తి పెదరోశయ్య బాలాజీ, దర్శపూడి డేవిడ్‌లు ఉన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ కార్యదర్శి గడిపూడి విశ్వనాథం, తెలుగుయువత మండల అధ్యక్షుడు జి.ధనుంజయ్, సంగం డెయిరీ డైరెక్టర్ జి. ఆంజనేయులు, రామారావు, ప్రసాద్, పొందూరి సుబ్బయ్య, శ్రీనివాసరావు, గోనుగుంట్ల పావయ్య కామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8: నరసరావుపేట పట్టణంలోని 25 వార్డు నుంచి యాదవ సామాజికవర్గానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య సమక్షంలో సోమవారం టీడీపీలో చేశారు. కార్యక్రమంలో కొండ్రుగుంట కృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: .నరసరావుపేటలో ఆదివారం రాత్రి భారీగా టీడీపీలో చేరారు.పట్టణ శివారు ప్రాంతమైన ఎస్ఆర్.కే.టి కాలనీ నుంచి 30 కుటుంబాలు, వరవకట్ట నుంచి 25 కుటుంబాలు వెంగల్ రెడ్డి కాలని, ఇస్లాంపేట నుండి టీడీపీ యువత నాయకులు శాఖమూరి మారుతి, విజయలక్ష్మి, రాగిణి 100 మంది కళాకారులు పెద్ద సంఖ్యలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరగా వారిని డాక్టర్ చదలవాడ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమానికి ముందు చిత్రాలయా సెంటర్ కోటప్పకొండ రోడ్ వరకు భారీ ర్యాలి సాగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హెరిటేజ్ పత్రాలను తగలపెట్టిన అధికారిని తొలగించాలి

● జీవీ ఆంజనేయులు డిమాండ్

వినుకొండ టౌన్, ఏప్రిల్ 8: తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో హెరిటేజ్ విలువైన పత్రాలను తగలపెట్టిన అధికారి కొల్లి రఘురామరెడ్డిని విధుల నుంచి తక్షణమే తొలగించాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలను కప్పి పుచ్చి మసిపూసి మారేడుకాయ చేసేందుకే పత్రాలను తగులపెట్టారని.. దీనిపై విచారణ చేపట్టాలని అన్నారు. ఈ విషయంపై కొల్లి రఘురామరెడ్డి ఎందుకు తొలగించలేదని అన్నారు. పెదకూరపాడు, క్రోసూరులో ప్రజాగళానికి వచ్చిన స్పందన చూసి ఓర్చుకోలేక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తన అనుచరులతో కార్యాలయాన్ని తగులపెట్టించడం దుర్మార్గమన్నారు. కళ్ళముందు ఓటమిని జీర్ణించుకోలేక టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. ఓడిపోతామన్న భయంతో టీడీపీలో చేరతానని, తనకు గానీ తన భార్యకు గానీ టీడీపీలో సీటు ఇవ్వాలని కోరిన మాట వాస్తవం కాదా అని ఈ సందర్భంగా నిలదీశారు. దాడులతో ప్రజాతీర్పును మార్చాలనుకోవడం అవివేకమన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న మా కార్యకర్తలు సమయంనం పాటిస్తున్నారని అన్నారు. శంకరరావు ఇసుక బకారుసుడని రోజుకు 30లక్షల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. గతంలో చంద్ర బాబునాయుడు కేవలం రవాణా ఖర్చులతోనే ఇసుకను సరఫరా చేశారన్నారు. శంకరరావు చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేసేస్థాయి నీది కాదని ఖండించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పెదకూరపాడు, సత్తెనపల్లిలో యువత నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. అబద్దాల ముఖ్యమంత్రి మౌనంగా ఉండడానికి ఆ రహస్యమేంటో వెలువరించాలన్నారు. మౌనానికి గల కారణంపై ఆ పార్టీలోని కార్యకర్తలకే అంతుపట్టడం లేదని ముఖ్యమంత్రి రోడ్‌షోలో తాగునీటి సమస్యతోపాటు వరికపూడిశెల గతంలో ఇచ్చిన హామీలపై ఏమైనా మాట్లాడుతారో ప్రజలు ఆశగా ఎదురు చూశారని అన్నారు.

కార్యక్రమంలో ఆర్యవైశ్య పల్నాడు జిల్లా అధ్యక్షులు గుడివాడ గుర్నాథం, దాసరి కోటేశ్వరరావు, పల్లమీసాల దాసయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల మెరుపు సమ్మె

● నిలిచిపోయిన పారిశుధ్య పనులు
● రెండు నెలలుగా జీతాలు చెల్లించని వైనం
● కొబ్బరినూనె కూడా పంపిణీ చేయలేని దుస్థితి



మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు, ప్రధాన రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలు

నరసరావుపేట, ఏప్రిల్ 8: నరసరావుపేట మునిసిపాల్టీ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదు. చిరు ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీతాల కోసం ఆందోళన బాట పట్టారు. పారిశుధ్య కార్మికులు సోమవారం మెరుపు సమ్మె చేశారు. పారిశుధ్య పనులను నిలిపివేశారు. జీతాలు చెల్లించాలని కోరుతూ మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్మికుల మెరుపు సమ్మెతో పట్టణంలోని రహదారులు చెత్తమయంగా మారాయి. కార్మికులకు అందించాల్సిన కొబ్బరినూనె, యూనిఫాం కూడా ఇవ్వడం లేదు. 8వ తేదీ గడుస్తున్నా ఫిబ్రవరి, మార్చి నెలకు సంబంధించిన జీతాలు చెల్లించలేదు. నరసరావుపేట మునిసిపాల్టీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. చివరకు పారిశుధ్య కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి చేరింది. జీతాల చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోంది. రెండు నెలలుగా జీతాలు లేక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు తీవ్ర ఆర్థిక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలలకు జీతాల చెల్లింపు నిలిచిపోయింది. పారిశుధ్య కార్మికులు 323 మంది, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 163 మంది మొత్తం 486 ఉన్నారు. వీరందరికి జీతాలు అందలేదు. పారిశుధ్య కార్మికులకు రెండు నెలలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒక నెల జీతం చెల్లించలేదు. కార్యాలయవర్గాల నిర్లక్ష్యం వలనే కార్మికుల జీతాలు నిలిచిపోయినట్టు చెబుతున్నారు. కార్మికులు పారిశుధ్య పనులు నిలిపివేయడంతో ప్రధాన రహదారులు చెత్తమయమయ్యాయి. తమకు రావాల్సిన రెండు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని కార్మికులు ధర్నా సందర్భంగా డిమాండ్ చేశారు. 2021-22 సంబంధించి కొబ్బరినూనె, సబ్బులు, 2023 సంవత్సరానికి కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫాం ఇవ్వాలి. చనిపోయిన కార్మికుని స్థానంలో కుటుంబ సభ్యుని పేరు నమోదు చేయాలని, విధి నిర్వహణలో ప్రమాదానికి గురై మృతిచెందిన కార్మికుడు కోటయ్యకు ప్రమాద బీమా కింద రూ.7 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే అమలుచేయాలని, జీతాలు వెనువెంటనే చెల్లించాలని కార్మికులు నినదించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట, ఏప్రిల్ 8: మునిసిపాలిటిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు తక్షణం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్మికులు, వివిధ సంఘాల నాయకులు మునిసిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం మెట్లపై కూర్చొని వారు నిరసన తెలిపారు. కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు చెల్లింపు జరగలేదని వారు పేర్కొన్నారు. ఈ విషయం పై అనేక సార్లు కమిషనర్‌ను కలసి విన్నవించినా ఫలితం కన్పించ లేదని వారు వాపోయారు. కార్యక్రమంలో నాగభైరు రామ సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, చెరుకుపల్లి నిర్మల, కే చెంచయ్య, భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మునిసిపల్ డీఈకి తక్షణం సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు: కమిషనర్


ఎస్ఆర్‌కేటీ కాలనీలో నీటి సరఫరాను పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 8: పట్టణ శివారు కాలనీలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి తాగునీటిని అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి పురపాలక సంఘంలో ఉన్న ఎస్ఆర్‌కేటీ కాలనీలలో తాగునీటి సమస్యపై సోమవారం తనిఖీలు చేపట్టారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర ఉండే సమయంలో నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత ఎమినిటీ సెక్రెటరీ టాప్ ఫిట్టర్, అసిస్టెంట్ ఇంజనీర్ల ఫోన్ నెంబర్ల బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరు కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఓలేటి శ్రీనివాసరావు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణరాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వినుకొండ రోడ్డులో అక్రమ మద్యం స్వాధీనం

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 8: పట్టణ శివారు వినుకొండ రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఓ వ్యక్తి అక్రమంగా కలిగి ఉన్న 15 సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సోమవారం నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార తెలిపారు. సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పట్టేపురం గ్రామానికి చెందిన ఈ మోహన్‌కృష్ణ అక్రమంగా మద్యాన్ని కలిగి ఉన్నట్టు కనుగొని అతన్ని అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి 17 సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఆమె తెలిపారు.

పలువురు వలంటీర్లు రాజీనామా


వినుకొండ టౌన్, ఏప్రిల్ 8: ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో పలువురు వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తన రాజీనామ లేఖను మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావుకు అందజేశారు. వలంటీర్ వ్యవస్థపై ఈసీ విధించిన ఆంక్షలకు నిరసనగా పట్టణ మున్సిపాల్టి పరిధిలోని హనుమానగర్, కొత్తపేటలకు చెందిన సుమారు 28మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. బ్రాహ్మణపల్లి పంచాతీ పరిధిలోని ఆరుగురు వలంటీర్లు ఎంపీడీవోకు రాజీనామ లేఖను అందజేశారు.

పన్ను చెల్లింపుదారులకు ఐదు శాతం రాయితీ

చిలకలూరిపేట, ఏప్రిల్ 8: 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి, రెండో అర్థ సంవత్సరాల ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను ఏకమొత్తంగా చెల్లించే వారికి ఐదు శాతం రాయితీని ఇస్తున్నట్టు మునిసిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు సోమవారం తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకే ఈ అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

నేడు అసిస్ట్‌లో ఉగాది వేడుకలు

చిలకలూరిపేట, ఏప్రిల్ 8: పట్టణంలోని అసిస్ట్ సేవా సంస్థ ఆవరణలో దాని సాంస్కృతిక విభాగం మేలుకొలుపు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నట్టు మేలుకొలుపు కార్యదర్శి జాష్టి విష్ణుప్రియ సోమవారం తెలిపారు. తెలుగు అకాడమీ సభ్యులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, బ్రహ్మశ్రీ ఐనవోలు సీతారామాచార్యులు పంచాంగ శ్రవణం చేస్తారని ఆమె వివరించారు.


నటరాజ పూజ అనంతరం జ్యోతి ప్రజ్వలనచేసి పోటీలను ప్రారంభిస్తున్న అనంతలక్ష్మి నూలు పరిశ్రమ ఈడీ సామినేని ఫణికుమార్ తదితరులు

ప్రేక్షకాదరణతోనే కళలు, కళాకారులకు గుర్తింపు

● అనంతలక్ష్మి నూలు పరిశ్రమ ఈడీ సామినేని ఫణికుమార్
● రెండో రోజు కొనసాగిన జాతీయస్థాయి నాటకోత్సవాలు

లింగారావుపాలెం (యడ్లపాడు), ఏప్రిల్ 8: ప్రేక్షకుల ఆదరణ, అభిమానం కళలు, కళాకారులకు గుర్తింపు తెస్తుందని అనంతలక్ష్మి నూలు పరిశ్రమ ఈడీ సామినేని ఫణికుమార్ పేర్కొన్నారు. లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్, యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి నాటికల పోటీలు రెండో రోజైన సోమవారం కొనసాగాయి. రెండో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఫణికుమార్ ముందుగా నటరాజపూజ అనంతరం జ్యోతి ప్రజ్వలనచేసి రెండోరోజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ఉన్నతికి దోహదం చేసే సాంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కొండవీటి కళాపరిషత్ అధ్యక్షులు కట్టా శ్రీహరిరావు, ఉపాధ్యక్షులు తోకల సాంబశివరావు, సభ్యులు కట్టా వీరాంజనేయులు, నంబూరు వీరాంజనేయులు, మల్నేని సీతారామాంజనేయులు, గుంటూరు కళాపరిషత్ అధ్యక్షులు ఆలోకం పెదఅబ్బయ్య, కనపర్తి శ్రీనివాసరావు, సినీ నటుడు చిట్టినేని లక్ష్మీనారాయణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. రెండో రోజు లింగారావుపాలెంలోని పోసాని సుబ్బారావుచౌదరి కళావేదికపై మూడు నాటికలు ప్రదర్శితమయ్యాయి. తొలి నాటిక నాలోన నీవె సందేశాత్మకం కాగా, రెండో నాటిక పక్కింటిమొగుడు సందేశాత్మకంతోపాటు హాస్యాన్ని పంచింది. తృతీయ నాటిక 'మనస్విని' ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది.

జిల్లా వ్యాప్తంగా పోలీసుల కవాతు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 8: త్వరలో 2024 సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. మండలంలోని యలమంద, చిన తురకపాలెం, చింతలపాలెం, క్రోసూరు మండలంలోని క్రోసూరు, పెదకూరపాడు మండలం, సత్తెనపల్లి పట్టణం, మాచవరం, మోర్జంపాడు, మల్లవోలు, కేజీపాడు, తదితర ప్రాంతాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయన్నారు.